దుర్గా నవరాత్రి, భీం వర్ధంతికి పటిష్ట భద్రత: ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30: రానున్న దుర్గానవరాత్రి ఉత్సవాలు, కుమరంభీం వర్ధంతికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ డీవీశ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో జిల్లాపోలీసు అధికారులతో నెలవారీ నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా శాంతిభద్రత సమస్య తలెత్తినప్పుడు త్వరగా సంఘటన స్థలానికి చేరుకునేలా సిబ్బంది ఎళ్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ గ్రామప్రజలు, యువతతోఉన్న సత్సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవాలన్నారు. గంజాయి, పశువులరవాణా, పేకాట,మట్కా,గుట్కా, ఎటువంటి అక్రమకార్యకలాపాలను జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్‌లలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలనితెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ రామానుజం, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 30పోలీసు యాక్టు అమలు

శాంతిభద్రతలదృష్ట్యా జిల్లావ్యాప్తంగా ప్రశాంతావాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి అక్టోబరు1నుంచి 31వరకు జిల్లా అంతటా 30పోలీసుయాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీసుకార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగసభలు, ప్రజలు గుమికూడి ఉండే విధంగాకార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదన్నారు. ఆయుధాలు కలిగిఉండరాదన్నారు.లౌడ్‌స్పీకర్లు, డీజేలునిషేదమని తెలిపారు.

కూలిన గోడ.. తప్పిన ప్రమాదం



కూలిన గోడను పరిశీలిస్తున్న ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మోబీన్

కాగజ్‌నగర్, సెప్టెంబరు 30: పట్టణంలోని ప్రభుత్వఉర్దూ పాఠశాల గోడ ఆదివారం రాత్రి కూలింది. గోడ కూలిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవటంతో ప్రమాదం తప్పింది. ఈ పాఠశాలను సోమవారం ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మోబీన్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిచాలని డిమాండు చేశారు. ఆయన వెంట విద్యార్థులు, వారి తల్లిదండ్రులున్నారు.

అక్షరాస్యత పెంచేందుకు కృషిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో రమేష్

కాగజ్‌నగర్, సెప్టెంబరు 30: అక్షరాస్యత పెంచేందుకు అంతా కృషిచేయాలని ఎంపీడీవో రమేష్ అన్నారు. సోమవారం వంజీరిలో న్యూఇండియా లిటరసీ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహణ సదస్సులో ఆయన మాట్లాడారు. నిరక్షరాస్యులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అందరికీఅవగాహణ వస్తోందన్నారు.కార్యక్రమంలో సుందిళ్ల రమేష్, స్వప్న, మాజీఉపసర్పంచి తిరుపతి, గ్రామయువజన అధ్యక్షుడు తిరుపతి, నీలబాయి, తిరుపతి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

వాంకిడి, సెప్టెంబరు 30:గోరఖ్‌పూర్ వైపునుంచి కరీంనగర్‌వైపు కంటైనర్ లారీలో అక్రమంగాతరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయనతెలిపిన వివరాలప్రకారం.. వాంకిడి మండలంలోని టోల్ ప్లాజావద్ద జాతీయరహదారి వద్ద ఆదివారంరాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా పక్కా సమాచారంమేరకు మహారాష్ట్ర వైపునుంచి వస్తున్న కంటైనర్ లారీని ఆపి తనిఖీచేశామన్నారు. ఈ తనిఖీల్లో కంటైనర్‌లో 9ఆవులు, రెండు గేదెలు, 2దూడలు పట్టుబడినట్లుతెలిపారు. పశువులను తరలిస్తున్నవ్యక్తులను విచారించగా మధ్యప్రదేశ్‌లోని చింద్వాడ జిల్లాకుచెందిన జగన్నాథ్‌రాథోడ్ పశువులను తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఈమేరకు జగన్నాథ్ రాథోడ్, సురేందర్ యాదవ్‌పై కేసునమోదు చేసినట్లు తెలిపారు. పట్టుకున్న పశువులను కాగజ్‌నగర్‌లోని గోశాలకుతరలించి లారీనిసీజ్‌చేసినట్లు తెలిపారు.

చింతలమానేపల్లి: మండలంలోని బాబాసాగర్‌గ్రామం నుంచి ఓ పికప్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఏడు పశువులను పట్టుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఎలాంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా వాహనంను పట్టుకుని సీజ్‌చేసి జేషాన్ మాలిక్ అనేవ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆసిపాబాద్ రూరల్, సెప్టెంబరు 30: జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జైనూరు, సిర్పూర్(యు)మండలాలకు చెందిన 97మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి చెక్కులతోపాటు బంగారం కూడా అందించాలన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ప్రభుత్వ కార్యాలయాల్లో మూలనపడ్డ జనరేటర్లు



- ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. తుప్పు పడుతున్న వైనం
- ప్రజాసేవలకు అంతరాయం
- సిబ్బందికి తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు ప్రజల సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరేటర్లు నిరుపయోగంగా మారాయి. నిర్వహణకు నిధులు మంజూరు కాక ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన జనరేటర్లు తుప్పు పట్టిపోతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు సరైన సమయంలో ధ్రువపత్రాలు అందక ఇబ్బందులు పడుతున్నారు.

వాంకిడి, సెప్టెంబరు 30: విద్యుత్‌కోతల సమయంలో కార్యాలయాల్లో పనులకు ఆటంకం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు జనరేటర్లు పంపిణీ చేసింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు ఆయా కార్యాలయాలకు జనరేటర్లు అప్పగించి చేతులు దులుపుకున్నాడు. అధికార యంత్రాంగం సైతం వీటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. కొన్ని కార్యాలయాల్లో అవి తుప్పు పట్టగా మరికొన్ని కార్యాలయాల్లో దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. దీంతో లక్షల రూపాయల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా మారింది. వర్షాకాలంలో చిన్న గాలి వానకు తరచూ విద్యుత్ సరఫరాలో గంటల తరబడి అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమయంలో ఆన్‌లైన్ సమస్యలతో కార్యాలయంలో పనులు నిలిచి పోతున్నాయి. కొన్నేళ్ల నుంచి జనరేటర్లు నిరుపయోగంగా ఉన్నా ఉన్నతాధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

తుప్పు పడుతున్న జనరేటర్లు..

జిల్లాలోని వాంకిడి, కౌటాల తదితర మండ లాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లు కార్యాలయాల బయట దిష్టిబొమ్మలా కనిపిస్తున్నాయి. పలు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లకు కనీసం షెడ్డు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఎండకాలంలో ఎండలో.. వర్షాకాలంలో తడుస్తూ పెట్టినచోటే తుప్పు పట్టిపోతున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు కార్యాలయంలో అత్యవసర పనులు నిలిపోయి ప్రజలకు ధ్రువ పత్రాలు సకాలంలో అందక ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.

జిల్లా వ్యాప్తంగా నిరుపయోగం...

జిల్లా వ్యాప్తంగా పలు మండలాలకు పంపిణీ చేసిన జనరేటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. విద్యుత్ కోతల సమయంలో కార్యాలయాల్లో పనులకు తీవ్ర ఆటంకం కలుగు తోందని సిబ్బంది వాపోతున్నారు. జనరేటర్లు పనిచేయక నిరుప యోగంగా ఉండడంతో ఇన్వర్టర్లు ఏర్పాటు చేసినా ఆన్‌లైన్ పనులు పూర్తి కావడానికి అవి సరిపోవడం లేదు. జిల్లాలో మంజూరు అయిన ప్రతి కార్యాలయంలో ఇదే పరిస్థితి నెలకొని ఉంది.

కార్యాలయ సిబ్బందికి తప్పని ఇబ్బందులు..

అత్యవసర సమయంలో విద్యుత్‌కోతలతో ఇంటర్‌నెట్ సేవలు అందడంలేదు. రాష్ట్రమంత్రులు, ఉన్నతాధికారులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ సమయంలో విద్యుత్‌పోతే సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. జనరేటర్లను నడిపించేందుకు డీజిల్, పర్యవేక్షణకు ఆపరేటర్, మరమ్మతులకు మెకానిక్‌లు అందుబాటులో ఉండాల్సి ఉంది. జనరేటర్ల నిర్వహణ కోసం ప్రభుత్వం ఆయా శాఖలకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో అధికారులు సొంతంగా ఖర్చులు వెచ్చించినా అవి వస్తాయో రావో తెలియని పరిస్థితి ఉండడంతో వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.

ఇన్వర్టర్లతోనే పనులు..

తహసీల్దార్ రియాజ్ అలీ, వాంకిడి



విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం ఏర్పడకుండా ఇన్వర్టర్లను వినియోగిస్తున్నాం. వీటితో కార్యాలయంలో పనులు చేసుకుంటున్నాం. అప్రకటిత కోతలు ఉంటే, ఇన్వర్టర్లు నిలిచిపోతే ఏం చేయలేని పరిస్థితి ఉంటుంది. జనరేటర్ల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించాం.

మరమ్మతులు చేయించాలి..

బండె తుకారాం, మాజీ సర్పంచు, వాంకిడి



ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లకు ఉన్నతాధికారులు మరమ్మతులు చేయించాలి. లక్షల రూపాయలతో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. విద్యుత్‌లో అంతరాయం జరిగినప్పుడు ఆన్‌లైన్ పనులు సకాలంలో పూర్తి కావడంలేదు. దీంతో సిబ్బందితో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు జనరేటర్లకు మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి.

బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రేఖ



నీరేటి రేఖ

సిర్పూర్(టి), సెప్టెంబరు 30: మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ నీరేటిరేఖను బీజేపీ రాష్ట్ర మహిళామోర్చా ఎగ్జిక్యూటీవ్‌గా నియమిస్తూ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఆర్ఎంపీ వైద్యుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

వాంకిడి, సెప్టెంబరు 30: మండలంలోని దాబా గ్రామంలో సోమవారం ఆర్ఎంపీ వైద్యుడు కొండల్ సంతోష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని దాబా గ్రామంలో అనుమతులు లేకుండా యాంటిబయాటిక్ మందులను, జ్వరాల బారినపడిన బాధితులకు అమ్ముతున్నారని వచ్చిన సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు అక్కడికి చేరుకొని మందులను పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేక పోవడంతో స్వాధీనం చేసుకుని ఆర్ఎంపీ వైద్యుడిని అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న మందుల విలువ సుమారు రూ.15వేలు ఉంటుందని ఆర్ఎంపీ వైద్యుడిని, మందులను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించినట్లు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే



సిర్పూర్(టి) ఆశ్రమ పాఠశాలలో నిద్రపోతున్న కలెక్టర్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30: ప్రజావాణిలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్లు దీపక్ తివారి, దాసరివేణు, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యథావిధిగా ఉంచాలని, జైనూరులో జరిగిన ఇరువర్గాల ఘర్షణలో నష్టపోయిన ఆర్యవైశ్యులకు ప్రభుత్వంచే పరిహారం ఇప్పించాలని జిల్లా ఆర్య వైశ్యసంఘం నాయకులు చక్రపాణి, కిరణ్‌కుమార్, సుగుణాకర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జైనూరు మండలం పట్నాపూర్ గ్రామపంచాయతీకి చెందినబర్గే ముక్తాబాయి తనభర్త మరణించినందున వితంతుపెన్షన్ మంజూరు చేయాలని, చింతలమానేపల్లి మండలం బాబాపూర్‌కు చెందిన జ్యోతి సదరం సర్టిఫికేట్‌ఇవ్వాలని దరఖాస్తు సమర్పించారు.

వాంకిడి మండలం లక్ష్మినగర్‌కు చెందిన శ్యాంరావు తమకాలనీలో విద్యుత్‌తీగలు వేలాడుతున్నాయని సరిచేయాలని దరఖాస్తు చేశారు. సిర్పూర్ (టి) మండలం శివపురం, పాతట్లగూడ, షేక్‌అహ్మద్‌గూడ గ్రామస్థులు తాము నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ గ్రామంలో రేషన్‌దుకాణం ఏర్పాటు చేయాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండలం మాలినికి చెందిన సంతోష్ ఈజీఎస్ క్షేత్ర సహాయకుడికిగా పనిచేస్తుండగా తొలగించారని తిరిగి అవకాశం కల్పించాలని, దహెగాం మండలం మొట్లగూడ గ్రామానికిచెందిన సంజీవ్ తనకు పౌరుసేవలకింద ఉపాధి కల్పించాలని అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సల్మాబేగం తనభర్త మరణించినందున తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని, అడదస్నా పూర్‌కు చెందిన తుకారం తనభూమికి సంబంధించి సవరణ చేయాలని దరఖాస్తుచేశారు. ఆసిపాబాద్ పట్టణానికి చెందిన ఎండీ అహ్మద్ మున్సిపాలిటీ మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

సిర్పూర్(టి): మండలకేంద్రంలోని కస్తూర్బా, ఇతర గురుకులాలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌లు బిల్లులు చెల్లించాలి సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు పైడి సంతోష్, బొమ్మెన శ్రీనివాస్, ఎజాజ్ అహ్మద్, టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) ఆశ్రమపాఠశాలలో కలెక్టర్ బస

సిర్పూర్(టి): రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ వసతిగృహంలో సోమవారం రాత్రి కలెక్టర్ వెంకటేష్‌దోత్రే బసచేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనం తరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, హెచ్‌డబ్ల్యూవో శ్రీనివాస్‌ను వసతిగృహంలో నెలకొన్న సమస్యలు, భవనం, తరగతిగదులు, విద్యాబోధన, మెనూ తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు బసచేసే, చదువుకునే గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి నిద్రించారు. ఆయనవెంట కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారా యణ, ఏటీడబ్ల్యూవో ఖమర్ హుస్సేన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

'కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం'

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30: కార్మికహక్కులకోసం నిరంతరం పోరాడుతామని ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆర్కే5గనిపై సోమవారం ఆయన మాట్లాడారు. కార్మికుల్లో ఏఐటీయూసీకి వస్తున్న ఆదరణను చూడలేక కొన్నియూనియన్లు తమను విమర్శిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదాపాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం పట్టించుకోని యాజమాన్యం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30: సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపైనే తప్ప కార్మికుల సంక్షేమంపై దృష్టిలేదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కే5 గనిపై కార్మికుల పెట్టెలను పగులగొట్టి వారివిలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లడం దారుణమన్నారు. కార్మికులకు సేఫ్టీలాకర్లు ఇచ్చి భద్రతకల్పించాలని డిమాండ్ చేశారు.

'ఎన్ మైనస్1 నిబంధన తొలగించాలి'

మందమర్రిటౌన్, సెప్టెంబరు 30: సింగరేణిలో పనిచేస్తున్న అత్యవసర సిబ్బందికి ఎన్‌మైనస్1ను ఎత్తివేయాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జెశ్రీనివాస్, పార్వతి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హెచ్ఎంఎస్ కార్యాలయం వద్ద వారు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం అత్యవసర సిబ్బంది ఎన్‌మైనస్1 ప్రవేశపెట్టడం వల్ల తాగునీటిసరఫరాతోపాటు పారామెడికల్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నిబంధనలు ఉద్యోగులకు ప్రాణసంకటంగా మారాయన్నారు. పాతపద్ధతిలో ప్లేడేలు కల్పించాలన్నారు. ఈ నిబంధన తొలగించకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు వెల్ది సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్లు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 30: సంస్థలో పనిచేస్తున్న ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్ల కేటాయించామని ఇన్‌చార్జీ ఎస్‌వోటూ జీఎం రవీందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం సాయంత్రం సీఈఆర్ క్లబ్‌లో మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు సంబంధించి 90క్వార్టర్లను ప్రకటించగా 91 మంది దరఖాస్తులు చేసుకున్నారని, సీనియారిటీ ప్రకారం 25మందికి క్వార్టర్లు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో అధికారులు రాజన్న, మైత్రేయబంధు, రాజలింగు పాల్గొన్నారు.



సింగరేణి సమాచారం

కార్మికులకు మెరుగైన లాభాల వాటా ఇప్పిస్తున్నాం



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

మందమర్రిటౌన్, సెప్టెంబరు 30: సింగరేణిలో 2023-24ఆర్థిక సంవత్సరానికి మెరుగైన లాభాల వాటా ఇప్పిస్తున్నామని దీనిని జీర్ణించుకోలేని టీబీజీకేఎస్ లాంటి కొన్ని సంఘాలు విమర్శిస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ధ్వజమెత్తారు. సోమవారం ఏరియాలోని కేకే5 గని వద్ద నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో కార్మికులు తమపై నమ్మకం పెట్టుకుని గుర్తింపు సంఘంగా ఎన్నుకున్నారని, అలాంటి కార్మికుల హక్కులను కాపాడడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, రాజేశం, నాగేశ్వర్‌రావునాయక్,బానయ్య తదితరులు పాల్గొన్నారు. ఏరియాలోని కేకే5 గనికి చెందిన కార్మికులు సోమవారం ఏఐటీయూసీలో చేరారు. వీరికి రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.

గోలేటిలో నియర్‌బై బాస్కెట్ పోటీలు

రెబ్బెన, సెప్టెంబరు 30: గోలేటి క్రీడామైదానంలో 91వ వార్షిక క్రీడాపోటీల్లో భాగంగా సోమవారం నియర్‌బై బాస్కెట్ బాల్ క్రీడాపోటీలను నిర్వహించినట్లు ఇన్‌చార్జి ఎస్‌వోటు జీఎం ఉమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఉద్యోగ క్రీడాకారులు కోల్‌ఇండియా స్థాయిలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ పర్సన్ అధికారి డి ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్, జనరల్‌క్యాప్టన్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతోనే ఆరోగ్యం: జీఎం



కరపత్రాలు విడుదల చేస్తున్న జీఎం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30: ఆరోగ్యకరమైన అలవాట్లతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా ఆర్కే8 డిస్పెన్సరీలో సోమవారం అవగాహనసదస్సు నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు గుండెపోటు నివారణకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ధూమపానం, మద్యపానం అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం గుండె వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఎంవో డాక్టర్ పి రమేష్ బాబు, డాక్టర్ వేదవ్యాస్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి'

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30: కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(ఎస్‌సీకేఎస్-ఏఐటీయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి మధు కోరారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్మికశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 26వేల రూపాయల కనీస వేతనం అందించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని తదితర డిమాండ్లు చేశారు. అనంతరం కార్మికశాఖ కమీషనర్‌తో పాటు సీఎండీ కార్యాలయ నిర్వహణాధికారికి వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎస్‌సీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గట్టు మహేందర్, సభ్యులు రవి వర్మ, రాజేశ్, సతీష్ పాల్గొన్నారు.

'లాభాల వాటా పెంచి ఇవ్వడానికి కృషి చేసింది ఏఐటీయూసీనే'

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 30: కార్మికులకు లాభాలవాటా పెంచి ఇవ్వడానికి ఏఐటీయూసీ ఎంతగానో కృషి చేసిందని కేంద్రకార్యదర్శి అక్బర్‌ఆలీ అన్నారు. సోమవారం రామకృష్ణాపూర్ ఓసీపీపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్‌మీటింగ్ పిట్‌సెక్రెటరీ రామకృష్ణఅధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా అక్బర్‌ఆలీ పాల్గొని మాట్లాడారు. లాభాలవాటా 33శాతంవరకు పెంచి కార్మికులకు సగటున1,90,000రూపాయలు అందచేయడానికి యూనియన్ ఎంతగానో కృషి చేసిందన్నారు. అలాగే కాంట్రాక్టుకార్మికులకు 5వేలరూపాయలు లాభాల వాటా చెలించడానికి యూనియన్ కంపెనీని ఒప్పించిందన్నారు. దీపావళి బోనస్ గతసంవత్సరం కంటే ఎక్కువగా93750రూపాయలను ఇవ్వడానికి కంపెనీని ఒప్పించామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్‌సెక్రెటరీ రాజ్‌కుమార్, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రాజేశ్వరరావు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

కాసిపేట: ఈ ఏడాది కార్మికులకు విడుదల చేసిన సీఎల్ఆర్ బోనస్ రూ.93,250 చెల్లిస్తారని, ఇది ఏఐటీయూసీ ఘనత అని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్‌కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు. సోమవారం కాసిపేట గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, ఖమ్మం మాజీ ఎంపీ విఠల్‌రావు పోరాట ఫలితంగానే కార్మికులకు ఉన్నత బోనస్ వచ్చిందన్నారు. సమావేశంలో నాయకులు వెంకటస్వామి, మీనుగు లక్ష్మీనారాయణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30, 9.45,12.15,12.25,12.30, 12.45,1.00,3.30,3.45, 3.45,4.00,4.15,6.45,7.00, 7.05,7.15,7.30,10.00, 10.05,10.25,10.30,10.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30, 10.00,11.35,11.55,12.10

జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15, 11.35,11.55,12.15,2.20, 2.50,3.10,3.30,3.50,5.55, 6.25,6.45,7.05,7.25,9.30,10.00, 10.20,10.30,10.40,11.00

నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15, 12.40,2.20,2.50,3.50,5.55,6.25, 7.00,7.25,9.30,10.00,10.30

సినీపొలిస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినీపొలిస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20

MASS JATHARA



వరంగల్		
రాధిక ఎ/సి - వరంగల్	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీనివాస - చౌటుప్పల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	అచ్చిరెడ్డి 70 - హాలియా
ఎస్2 ఎ/సి - వరంగల్	శివరామకృష్ణ - వేములవాడ	వెంకటేశ్వర - తిరుమలగిరి
అమృత 70 - హన్మకొండ	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	సుజన 70 - చిట్యాల
ASIAN శ్రీదేవి - హన్మకొండ	శ్రీనివాస - చొప్పదండి	వెంకటేశ్వర - వలిగొండ
SVC సూర్య కమం. - మహబూబాబాద్	రాజశ్రీ సినిమా - రాయకల్	లక్ష్మి - యాదగిరిగుట్ట
SVC దేవి 70 - జనగాం	నిజామాబాద్	లక్ష్మి 70ఎంఎం - మాల్
భవాని 70 - కాజీపేట్	లలిత మహల్ - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
జయశ్రీ - నర్సంపేట్	SVC విజయ - నిజామాబాద్	MRR సాయిరాం - పోచంపల్లి
ఊర్వశి - భూపాలపల్లి	గీత - నిజామాబాద్	సత్యనారాయణ - చండూర్
ASIAN రామకృష్ణ - తొర్రూర్	PVR వేణు - నిజామాబాద్	పద్మావతి ఏ.పా - దామరచర్ల
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	PVR సినిమాస్ - ఆర్మూర్	తారా సినిమా - మోత్కూర్
తిరుమల ఎ/సి - ములుగు	వి.శాంతి - కామారెడ్డి	ఆదిలాబాద్
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల	వెంకటేశ్వర - బోధన్	ASIAN నటరాజ్-ఆదిలాబాద్
	మహేశ్వరి - బాన్సువాడ	SVC జెమిని - మంచిర్యాల
	బృందావన్ - ఆర్మూర్	ASIAN శ్రీనివాస - మంచిర్యాల

ఖమ్మం | కరీంనగర్ | మహబూబ్‌నగర్ | మెదక్ | రంగారెడ్డి | నల్గొండ | రాయచూర్

హెచ్ వర్షన్

గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

తాండూర్, సెప్టెంబరు 30: గంజాయి మొక్కలను పెంచుతున్న కిష్టంపేట గ్రామానికి చెందిన కామెర దుర్గయ్యను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయగా పెరటిలో 8 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని తెలిపారు. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని దుర్గయ్యపై కేసు నమోదు చేశామన్నారు. గంజాయి విక్రయం, రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే 8712656575 సమాచారం ఇవ్వాలన్నారు.

అక్టోబర్ 3న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

SRI VIJAYA FILMS

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	స్వప్న - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణవేద్యాద్రి - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాక్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
సినీప్లానెట్ - భైరాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm	సినీపొలిస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30	సినీపొలిస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00	సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	

వరంగల్ | నిజామాబాద్ | ఖమ్మం | నల్గొండ | కరీంనగర్ | మహబూబ్‌నగర్ | మెదక్ | రంగారెడ్డి | ఆదిలాబాద్ | రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 3న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీపొలిస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీపొలిస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట

BGM STUDIO RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి


శ్రీనివాస్ (ఫైల్)

నస్పూర్, సెప్టెంబరు 30: నస్పూర్ గేట్ సమీపంలో జాతీయ రహ దారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీరాంపూర్ కాలనీకి చెందిన క్లాత్ స్టోర్ వ్యాపారి వంగ శ్రీనివాస్ (38) మృతి చెందాడు. మంచిర్యాల వెళ్లి రాత్రి సమయంలో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో వంగ శ్రీనివాస్ తలకు తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతి చెందగా వెనుక కూర్చున్న రాకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సోమవారం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య అమృత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 30: పట్టణంలోని మేదరివాడకు చెందిన చింత విజయలక్ష్మి (47) అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిందని పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. మృతురాలి మెడ, చేతులపై కమిలిపోయిన గాయాలున్నాయి. మృతురాలికి, వారి బంధువులకు మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయని, ఆ కారణం చేతనే ఆమెను హతమార్చారని కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విజయలక్ష్మి భర్త చనిపోగా, కూతురుకు వివాహమైంది. విజయలక్ష్మి ఒంటరిగా ఉంటుందని తెలిపారు. మృతురాలి కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య


బుచ్చయ్య (ఫైల్)

దండేపల్లి, సెప్టెంబరు 30: పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన కోవ్వుల బుచ్చయ్య (50) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. బుచ్చయ్య నాలుగేళ్ల క్రితం దుబాయ్ వెళ్ళేందుకు అప్పు చేశాడు. ఏజెంట్ మోసంతో వెళ్ళలేకపోయాడు. అప్పు తీర్చడం కోసం మ్యాదరిపేటలో ఉన్న 4గుంటల భూమిని అమ్మేశాడు. ఇంకా అప్పు ఉండడంతో ఎలా తీర్చాలని కుటుంబ సభ్యులతో బాధపడేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల, అనంతరం కరీంనగర్ తరలించగా చికిత్స పొందు తూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నా రు. మృతుడి కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు.

రిటైర్డ్ లోడింగ్ కార్మికుడి ఆత్మహత్యాయత్నం

కాసిపేట, సెప్టెంబరు 30: దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ రిటైర్డ్ లోడింగ్ కార్మికుడు సామనపెల్లి పోచం (56) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామ శివారులో పురుగుల మందు తాగగా స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్‌లో డిస్పెన్సరీకి, మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. 5 ఏండ్ల క్రితం భార్య తులసీ మృతి చెందింది. భార్య మరణాన్ని తట్టుకోలేక అప్పటి నుంచి మనస్తాపంతో బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

షెడ్లను కూల్చిన వారిపై కేసు నమోదు

మంచిర్యాల అర్బన్ సెప్టెంబరు 30: కోర్టు వివాదంలో ఉన్న ఉమర్ మియా కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ స్థలంలో రేకుల షెడ్లు, ప్రహరీ గోడలను కూల్చిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు. ఆ భూమిలో నస్పూర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి చిపెల్లి దుర్గయ్య గర్మిళ్ల శివారులో గల రోడ్ నెంబర్ 83, లేఅవుట్ అప్రూవల్ నెం.42/78, ప్లాట్ నెం.64లో 355.55 చదరపు గజాల భూమిని కొనుగోలు చేశాడు. తాను కొనుగోలు చేసిన భూమిలో మున్సిపాలిటీ అనుమతులతో ప్రహరీ, రేకుల షెడ్‌ను నిర్మించాడు. ఈ నెల 28న గుర్తు తెలియని వ్యక్తులు ప్రహరీ, రేకుల షెడ్‌ను కూల్చివేశారు. బాధితుడు దుర్గయ్య ఫిర్యాదు మేరకు ఎండీ.మిన్హాజోద్దిన్‌తోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆర్ఎంపీ వైద్యుడి అరెస్ట్

నస్పూర్, సెప్టెంబరు 30: నాగార్జునకాలనీకి చెందిన చింతం శ్రీలత(25) మృతికి కారణమైన ఆర్ఎంపీ వైద్యుడు బిరుదుల ప్రశాంత్‌ను అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ అశోక్ తెలిపారు. సోమవారం సీసీసీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 28న మృతురాలు శ్రీలతకు జ్వరం రాగా భర్త రాజుతో కలిసి ఆర్ఎంపీ వైద్యుడు బిరుదుల ప్రశాంత్‌ను సంప్రదించారు. ఆయన ఉదయం వారి ఇంటికి వచ్చి ఇంజక్షన్లు కలిసి సెలైన్ పెట్టాడు. కొద్దిసేపటికి శ్రీలతకు తీవ్రమైన చలి రావడంతో రెండు ఇంజక్షన్లు వేసి తగ్గిపోతుందని చెప్పాడు. శ్రీలత కొద్దిసేపటికే అపస్మారక స్థితిలోకి వెళ్లగా, ఆమె భర్త రాజు మంచిర్యాలలోని ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి కరీంనగర్‌కు తీసుకెళ్లాడు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ 29న మృతి చెందింది. మృతురాలి తండ్రి ముక్కెర సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు ఆర్ఎంపీ వైద్యుడు బిరుదుల ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఎస్ఐ సుగుణాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహిస్తేనే సమాజంలో గుర్తింపు

దండేపల్లి, సెప్టెంబరు 30 : ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వహిస్తేనే సమాజంలో గుర్తింపు వస్తుందని డీఈవో యాదయ్య సూచించారు. దండేపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి సోమవారం పదవీ విరమణ పొందుతున్న బీసగోని శంకర్‌గౌడ్‌కు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన మాట్లాడారు. డీఈవోతోపాటు జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాఠశాల సిబ్బంది శంకర్‌గౌడ్-రమాదేవి దంపతులను సన్మానించారు. డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు తమ విధులను నిర్వర్తిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. శంకర్‌గౌడ్ శేష జీవితం సుఖసంతోషలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రకాష్‌రావు సేవలు ప్రశంసనీయం

నెన్నెల: మండల నోడల్ అధికారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం దండనాయకుల ప్రకాష్ రావు సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ప్రకాష్‌రావుకు సోమవారం నెన్నెలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు బొమ్మెన హరీష్‌గౌడ్, తోట శ్రీనివాస్, ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెన్నూరు: కొమ్మెర జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గోసంగారి విజయలక్ష్మీ పదవీ విరమణ పొందగా ఆమెను పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఎంఈవో రాధాకృష్ణమూర్తి, హెచ్ఎం విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

చెన్నూరు, సెప్టెంబరు 30: చెన్నూరులోని రైజింగ్ సన్ పాఠశాలలో సోమవారం ఎన్నికల నిర్వహణపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, ఉపసంహరణ, పోలింగ్‌బూత్ ఏర్పాటు, ఓటింగ్ నిర్వహించారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. కరస్పాండెంట్ ఖాజాఖంరొద్దీన్, ప్రధానోపాధ్యాయుడు రవికిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాజంలో అందరూ సమానమే

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30: సమాజంలో అందరూ సమానమేనని డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జె.వెంకటేశం అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ చందర్ ఆధ్వర్యంలో తాళ్లపల్లిలో సమావేశం నిర్వహించారు. ఒకరిపై ఒకరు వివక్ష చూపకుండా కలిసిమెలిసి మెలగాలని సూచించారు. ఏఎస్‌డబ్ల్యూఓ రవీందర్, ఏఎస్ఐ అజీజ్, హెచ్‌డబ్ల్యూఓ కుమారస్వామి, దరశథం, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: వెంకటాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్‌జీవో దేవరాజు, ఎఎస్ఐ రజితలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌరుల హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఆర్ఐ గణపతి, కిశోర్ పాల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 30: మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షురాలు గడ్డం రజనీ తెలిపారు. సోమవారం 1వ వార్డులో కాంగ్రెస్ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలు సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు సభ్యత్వం చేపడుతున్నామన్నారు. నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్, శ్రీనివాస్, మండ భాస్కర్, లక్ష్మీ, కళ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ


ముల్కల్లలో చీరలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హాజీపూర్, సెప్టెంబరు 30: కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం పలు గ్రామాల్లో మహిళలకు ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు కోడలు శైలేఖ్య, సోదరీమణులు రుక్మిణి, సత్యశ్రీలు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళలు సంతోషంగా బతుకమ్మ పండగను జరుపుకోవాలని చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. రవి, గెనె సతీస్‌రావు, కుమార్ యాదవ్, సతీష్ యాదవ్, సురేందర్, పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్: బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగుతోంది. పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం చీరల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోడలు శైలేఖ్య, రుక్మిణి, శ్రీసత్యలు పాల్గొన్నారు.

తీర్పును తప్పుపట్టడం సరికాదు

దండేపల్లి, సెప్టెంబరు 30: రాష్ట్రాల వారీగా ఏబీసీడీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టును తీర్పును కొందరు మాల నాయకులు తప్పు పట్టడం సరికాదని ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు అన్నారు. సోమవారం దండేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి తహసీల్దార్ సంధ్యరాణికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ వర్గీకరణ చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఎస్సీ కులాలందరు గౌరవించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టడం హేయమైన చర్య అని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సత్తయ్య, బచ్చల అంజన్న, కొంగల నవీన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడలు

హాజీపూర్, సెప్టెంబరు 30: గుడిపేటలోని 13వ బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు సోమవారం రెండవ రోజు కొనసాగాయి. జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎఫ్‌పీసీ సర్వసభ్య సమావేశం

హాజీపూర్, సెప్టెంబరు 30: మండల కేంద్రంలో సోమవారం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సన్నరకం ధాన్యం ఎఫ్‌పీసీ ద్వారా కొనుగోలు చేసి నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించేందుకు రైతుల నుంచి సేకరించాలని, నాబార్డు ద్వారా రుణ సహాయం కోరాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు అందేలా పలు తీర్మానాలు చేశారు. గోనె శ్యాంసుందర్‌రావు, సహకార బ్యాంకు మేనేజర్ తిరుపతి, ఎఫ్‌పీసీ డైరెక్టర్‌లు శ్రీనివాసరావు, బొడ్డు శంకర్, చిన్నయ్య, తిరుపతి, ధర్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వన్ టౌన్ సీఐకి సన్మానం

బెల్లంపల్లి, సెప్టెంబరు 30: ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకున్నందుకు రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న వన్‌టౌన్ సీఐ దేవయ్యను సోమవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం దక్కడం ఆనందంగా ఉందన్నారు. నాయకులు మహ్మద్ గౌస్, మల్లేష్, మహేష్, రాజలింగు, శంకర్, మహ్మద్ సాబీర్, మహ్మద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో ఆదరిద్దాం..

నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం



బెల్లంపల్లి, సెప్టెంబరు 30 : వారి అనుభవం మనకు మార్గ నిర్దేశనం.. వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులు ఇంట్లో ఒక ధీమా ఉంటుంది. కానీ నేడు పరిస్థితులు భిన్నంగా మారాయి. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. బతుకుపోరాటంలో ఎవరి దారి వారిదే అనే పరిస్థితి ఏర్పడింది. పిల్లల చదువు, ఉద్యోగాలు, బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు. మరికొందరు విదేశాలకు వెళ్తుండడం వృద్ధులకు శాపంగా మారుతోంది. కొందరు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఓల్డేజ్ హోంలలో చేర్పిస్తుండడంతో వృద్ధులు మానసికంగా కృంగిపోతున్నారు. ఆస్తుల కోసం తల్లిదండ్రులపై దాడులకు పాల్పడుతుండడం, మరికొందరైతే ఏకంగా హత్య చేసిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వృద్ధాప్యంలో కొడుకుల వద్ద సేద తీరాల్సిన తల్లిదండ్రులు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరగడం, మరికొందరు అనాధల్లా మారుతున్న సంఘటనలు ఉన్నాయి.

ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని యేటా అక్టోబరు 1న నిర్వహిస్తున్నారు. మొదటిసారిగా 1984లో వియన్నాలో వయోవృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు జరిగింది. సీనియర్ సిటిజన్ అనే పదం కూడా ఈ సదస్సులో వాడారు. 1990లో ఐక్యరాజ్య సమితి వృద్ధుల కోసం ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించి ప్రపంచ దేశాలు అమలు చేయాలని కోరింది. 1991 అక్టోబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ప్రస్తుతం చిన్న కుటుంబాలు పెరిగిపోవడం, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వారి బాగోగులు చూడకపోవడం, ఇంటి నుంచి గెంటివేస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరిస్తాం: సబ్ కలెక్టర్


సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 30: ప్రజావాణికార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఆమెమాట్లాడారు. ప్రజావాణిఫిర్యాదులో 71మందిఅర్జీలు పెట్టుకోగా, భూ సమస్యలు34, పెన్షన్ 18, ఆహార భద్రత కార్డు 1, ఇతర అంశాలకు 18దరఖాస్తులు వచ్చినట్టు సబ్‌కలెక్టర్ కార్యాయం సిబ్బంది ప్రకటించారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో..

పట్టణంలో ప్రభుత్వడిగ్రీకళాశాలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరుగనున్న బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌శ్రీదేవి, సిబ్బందిపాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకురాళ్లు..

సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాను సోమవారం బీఆర్ఎస్ నాయకురాళ్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. సిర్పూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మౌల్కర్ లలిత, బీనా మండల్, సుజాత పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో జిల్లాను ముందంజలో ఉంచాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30: విద్యార్థులకు అభ్యసన పఠనాన్ని అలవాటు చేసి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే2024లో జిల్లాను ముందంజలో నిలపాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని అన్నిప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటుఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కేంద్ర విద్య, మానవవనరుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న నేషల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా 3, 6, 9 తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ర్యాండమైజేషన్ ప్రకారం పాఠశాలలను ఎంపికచేసి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. తదనుగుణంగా విద్యార్థులను ఆ దిశగా సిద్ధం చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని, మౌఖిక పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీల పోస్టర్లు విడుదల

వాంకిడి, సెప్టెంబరు 30: విజయదశమి, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అక్టోబరు8 నుంచి నిర్వహించనున్న జిల్లాస్థాయి కబడ్డీపోటీల పోస్టర్లను సోమవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.16 వేలు, రెండవ బహుమతిగా రూ.8 వేలు అందిస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తమజట్టు పేర్లను 7వ తేదీలోగా 9705749712, 8008554313 నంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, జమాల్‌పూరి సుధాకర్, జైరాం, అనిల్, దాదాజీ, గణేష్, రమేష్, శివాజీ పాల్గొన్నారు.

డీఎస్సీలో రాణించిన జిల్లావాసులు


దుర్గం ప్రవీణ్


సునీత


సోదరులు గణేష్, సతీష్

కాగజ్‌నగర్/రెబ్బెన, సెప్టెంబరు 30: ప్రభుత్వంవిడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో పలువురు టాపర్లుగా నిలిచారు. కాగజ్‌నగర్ మండలం అందవెల్లికి చెందిన అంగల శిరిష ఎస్జీటీ విభాగంలో టాపర్‌గా నిలిచారు. రెబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన ప్రశాంత్ స్కూల్‌అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యూకేషన్ విభాగంలో టాపర్‌గా నిలిచారు. చిప్పసునిత స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ విభాగంలో టాపర్‌గా నిలిచారు. అలాగే కోసిని గ్రామానికి చెందిన అదె తరుణ్ 13వ ర్యాంకు సాధించారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన దుర్గం ప్రవీణ్ 20వ ర్యాంకు సాధించారు.

బెజ్జూరు: మండలానికి చెందిన అయిదుగురు ఉపాధ్యాయ కొలువులకు ఎంపికయ్యారు. మండలంలోని ముంజంపల్లికిచెందిన డబ్బులసురేందర్ (ఎస్‌జీటీ), డబ్బుల మురళీ(ఎస్‌జీటీ), పాపన్నపేటకుచెందిన తుమ్మిడే కమలాకర్(ఎస్ఏ), ఊట్ సారంగపల్లికి చెందిన కొప్పులరాజ్‌కుమార్ (ఎస్‌జీటీ)కి ఎంపిక కాగా చిన్నసిద్దాపూర్‌కు చెందిన టాకిరే గణపతి ఎస్ఏ, టీపీటీ, ఎస్‌జీటీ మూడింటికి ఎంపికయ్యాడు.

పెంచికలపేట: మండలంలోని ఎల్లూరు గ్రామానికిచెందిన అన్నదమ్ములు అప్పాజీ గణేష్ (ఎస్ఏ), అప్పాజీ సతీష్(ఎస్ఏ) ఎంపికయ్యారు. అలాగే మండలకేంద్రానికిచెందిన నల్గొండ అనీల్(ఎస్జీటీ), కొయ్యడ సాయికుమార్ (ఎస్జీటీ), చెడ్వాయికి చెందిన నందిపేట అశోక్(ఎస్జీటీ), లోడ్‌పల్లికి చెందిన కిశోర్(ఎస్జీటీ)కి ఎంపికయ్యారు. కొయ్యడ సాయికుమార్ ఇప్పటికే సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

అండర్-17 హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక


ఎంపికైన బాలికల జట్టు


ఎంపికైన బాలుర జట్టు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 30: హ్యాండ్‌బాల్ అండర్-17 జిల్లాజట్లను ఎంపిక చేసినట్లు హెడ్‌మాస్టర్ జంగు, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి సాంబశివరావు తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని గిరిజనఆశ్రమ పాఠశాల క్రీడామైదానంలో స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంపికపోటీలను ఏసీఎంవో ఉద్ధవ్ క్రీడాకారులను పరిచయంచేసుకుని ప్రారంభించారు. పోటీల్లో ఉమ్మడిజిల్లా నుంచి 84మంది బాలికలు, 84మందిబాలురు పాల్గొనగా ఇందులో 16మంది బాలికలు, 16మంది బాలురను ఎంపిక చేశామన్నారు. వీరువచ్చేనెల3నుంచి5వరకు నారాయణపేట జిల్లాకోస్గిలోజరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాతరపున పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను డీఈవోయాదయ్య అభినందించారు. కార్యక్రమంలోక్రీడాధికారి మీనారెడ్డి, కోచ్ అరవింద్, రాకేష్, పీడీ, పీఈటీలు విద్యాసాగర్,రవి, సాయి,రజిత, విశాల,దీపిక,రాజేశ్వరి పాల్గొన్నారు.

5వరకు డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30: డీఎస్సీ-2024 పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఈనెల1 నుంచి 5వతేదీవరకు జిల్లాకేంద్రంలోని జడ్పీబాలుర పాఠశాలలో నిర్వహిస్తామని డీఈవో యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒర్జినల్ ధ్రువపత్రాలతో, అటెస్ట్ చేయబడిన రెండుసెట్ల జిరాక్స్ ప్రతులను తీసుకురావాలన్నారు. 1:3లో సెలెక్ట్అయిన అభ్యర్థులకు మొబైల్‌కు ఎస్ఎంఎస్ లేదా మెయిల్‌ద్వారా సమాచారం అందిస్తామని వారు మాత్రమే హాజరు కావాలన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 30: నేడు జిల్లా కేంద్రం లోని టాస్క్‌రీజనల్ సెంటర్ కార్యాలయంలో నిర్వహించే జాబ్‌మేళాను జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ రీజనల్‌సెంటర్ మేనేజర్ సాయికుమార్ తెలిపారు. 30సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతీయువకులు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు.

సంక్షిప్త సమాచారం..

ఆసిఫాబాద్: జిల్లాకేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ కళాశాలలో షీటీంఇన్‌చార్జి సునీత విద్యార్థినులకు మహిళాచట్టాలపై అవగాహన కల్పించారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు, షీటీం(8712670564)ను సంప్రదించాలన్నారు.

-ప్రభుత్వసంక్షేమ అభివృద్ధిపథకాలను సమర్థవంతంగా అమలుచేస్తూ ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగిసేవలు మరువలేనివని డీపీవో భిక్షపతిగౌడ్ అన్నారు. సోమవారం జిల్లాపంచాయతీ కార్యాలయంలో సబార్డినేట్‌గా పనిచేస్తున్న ఎం పురుషోత్తం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని సన్మానించి ఆయనసేవలను కొనియాడారు.

ఆసిఫాబాద్‌రూరల్: పిల్లలకు చదువుతోపాటు సమాజంపై కూడా అవగాహన కల్పించాలని జిల్లా మహిళా సాధికారతకేంద్రం సమన్వయకర్త శారద అన్నారు. సోమవారం జడ్పీఉన్నతపాఠశాలలో నిర్వహించిన ప్రత్యేకఅవగాహన కార్యక్రమంలో ఆమెపాల్గొని మాట్లాడారు. పిల్లలకు సమాజంలో జరిగేఅంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసరసమయంలో హెల్ప్‌లైన్‌లు 108, 181, 1098 ఉపయోగించుకోవడం తెలియజేయాలన్నారు.

-అత్యాచారానికి గురైన బూర్గుడగ్రామానికి చెందిన బాధితురాలికి అండగా ఉంటామని జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు అన్నారు. మాజీఎంపీపీ బాలేష్‌గౌడ్‌తో కలిసి సోమవారం బాధితురాలిని పరామర్శించారు.

-బాధితకుటుంబానికి అండగా ఉంటామని మహిళా కమిషన్ సభ్యురాలు కుంరం ఈశ్వరీబాయి అన్నారు. జిల్లాపర్యటనలో భాగంగా బాలికకుటుంబాన్ని పరామర్శించారు. నిందితుడికిశిక్షపడేలా చూస్తామన్నారు.

-జిల్లాకేంద్రంలోని గిరిజనగురుకులబాలికల క్రీడా పాఠశాలలో జిల్లాగ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో టీఆర్డీవోదత్తారాం అధ్యక్షతన స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దీపక్‌తివారి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు.

కెరమెరి: మండలంలోనిఅయాగ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి సోమవారం ఎంపీడీవో అంజద్ పాషా ఆధ్వర్యంలో డాక్టర్లు వైద్యపరీక్షలు చేయించారు.

వాంకిడి: వాంకిడిలోని బాలికలఆశ్రమ పాఠశాలలో, గోయగాం, సోనాపూర్‌గ్రామాల్లో సోమవారం వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పలువురి నుంచి రక్తనమునాలు సేకరించి మందులు పంపిణీ చేశారు.

తిర్యాణి: మహిళాశక్తి కింద స్వయం సహాయక సంఘాలమహిళలకు పెరటి కోడిపిల్లలను సోమవారం జంగుబాయి మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు అందజేశారు.20మంది స్వయంసహాయ సంఘాల సభ్యులకు వెయ్యి కోడి పిల్లలు అందజేశామన్నారు.

చింతలమానేపల్లి: మండల తెలంగాణ జానపద కళాకారులసంఘంను సోమవారం రాష్ట్రకార్యదర్శి మధు, రాజబాబు ఆధ్వర్యంలోఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగాశేఖర్, అధ్యక్షుడిగా సత్తయ్య, ఉపాధ్యక్షులుగా సంజీవ్,వనజ,దేవాజీ,ప్రధానకార్యదర్శిగానారాయణ, సంయుక్త కార్యదర్శిగా మల్లేష్, శారద, సురేష్, కోశాధికారిగా గోవిందరావు,కార్యనిర్వాహక కార్యదర్శులుగా సత్తన్న, మాదవ్, ప్రచారకార్యదర్శిగా హనుమంతు, సత్తన్న, సలహాదారులుగా మార్కండేయ, రమేష్‌ను ఎన్నుకున్నారు.

బెజ్జూరు: మండలంలోని కుశ్నపల్లి నుంచి సోమినికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. అయిదు నెలల నుంచి బస్సు సౌకర్యం లేక గ్రామస్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఈ విషయం ఎమ్మెల్సీ దండెవిఠల్‌కు గ్రామస్థులు తెలపడంతో స్పందించిన ఆయన వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించి బస్సునడిచే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు టీపీసీసీ సభ్యుడు హర్షద్‌హుస్సేన్ తెలిపారు.

కౌటాల: మండలంలోని ముత్తంపేట, తాటిపల్లి గ్రామాల్లో సోమవారం తెలంగాణ గ్రామీణబ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో ఆర్థికఅక్షరాస్యత, పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజర్ రాజ్‌కుమార్, ఎఫ్ఏ మహేష్, కళాజాత బృందం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అటవీ సంరక్షకులు ఏరి..?

- జిల్లా అటవీ శాఖలో సిబ్బంది కొరత
- అడవులపై కొరవడుతున్న పర్యవేక్షణ
- అధికారులకు తప్పని అదనపు పనిభారం
- మూడు డివిజన్లకు డీఎఫ్‌వోనే ఇన్‌చార్జి



బెల్లంపల్లి, సెప్టెంబరు 30: అటవీ శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోంది. కింది స్థాయి ఉద్యోగులు మొదలుకుని ఉన్నతాధికారుల వరకు కీలక పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. దీంతో అటవీ సంపదకు రక్షణ కరువైంది. అక్రమార్కుల గొడ్డలి వేటుకు విలువైన అటవీ సంపద తరిగిపోతుంది. దీంతోపాటు వేటగాళ్లు వన్యప్రాణులను హతమారుస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అటవీ శాఖలో ఖాళీలు వెక్కిరిస్తుండడంతో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందిపై అదనపు భారం పడుతోంది.

జిల్లాలో అటవీ విస్తీర్ణం

జిల్లాలో మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, జన్నారం అటవీ డివిజన్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో మంచిర్యాలలో 55,005 హెక్టార్ల అడవి విస్తీర్ణం ఉండగా, బెల్లంపల్లిలో 40,658 హెక్టార్లు, చెన్నూరు డివిజన్ పరిధిలో 53,723 హెక్టార్లు, జన్నారం డివిజన్ పరిధిలో 27,312 హెక్టార్లలో అడవి విస్తరించి ఉంది. వీటి పరిధిలో పనిచేస్తున్న అధికా రులు అడవులను, వన్యప్రాణులను రక్షిస్తూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తారు. దీంతోపాటు అటవీ భూములను పరిరక్షించడం అధికారులకు కత్తిమీద సాములా మారింది. వీటిని రక్షించే సందర్భంలో సిబ్బందిపై దాడులు సైతం చోటుచేసుకుంటున్నాయి.

అడవులపై కొరవడుతున్న పర్యవేక్షణ

అటవీ శాఖలో ఖాళీలు వెక్కిరిస్తుండడంతో అడవులపై పర్యవేక్షణ కొరవడుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అక్రమార్కులు కలప స్మగ్లింగ్, కొందరు అటవీ భూములను ఆక్రమించడం వంటివి చోటు చేసుకుంటున్నాయి. అటవీశాఖ అధికారులు సర్వే చేపడుతున్న సమయంలో అటవీ భూమి అన్యాక్రాంతానికి గురవుతుండడంతో తరుచూ రైతులకు, అటవీ శాఖ అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఘర్షణలకు దారి తీస్తోంది. దీంతో పాటు వేటగాళ్లు వన్య ప్రాణులను హతమారుస్తున్నారు. కొందరు విద్యుత్ వైర్లు, ఉచ్చుల సహాయంతో అటవీ జంతువులను వేటాడి మాంసాన్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అటవీ శాఖలోని పోస్టులను భర్తీ చేసి అడవులను, వన్యప్రాణులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల కొరతతో అటవీ సంరక్షణకు ఇబ్బందులు

జిల్లాలో అటవీ శాఖలో ఖాళీ పోస్టులు వెక్కిరిస్తు న్నాయి. జిల్లాలో మొత్తం ఫారెస్టు రేంజ్ అధికారుల పోస్టులు 16 ఉండగా 11 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతోపాటు బీట్ అధికారులు (ఎఫ్‌బీవో) పోస్టులు 242కుగాను కేవలం 137 మంది విధులు నిర్వహిస్తుండగా 105 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అటవీ సెక్షన్ అధికారులు (ఎఫ్ఎస్‌వో) పోస్టులు 46 మంది విధులు నిర్వహిస్తుండగా 5 పోస్టులు ఖాళీగా ఉన్నా యి. అటవీ బీట్ అధికారుల భర్తీని 2019లో చేపట్టారు. ఇందులో చాలా మంది ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో వెళ్లిపోయారు. అంతేకాకుండా యేటా పదవీ విరమణతో ఖాళీల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 5 ఏండ్లుగా ప్రభుత్వం అటవీ శాఖలో పోస్టులను భర్తీ చేయడం లేదు. అలాగే డీఎఫ్‌వో సైతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జన్నారం, చెన్నూరు డివిజన్‌లకు ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్లు లేకపోవడంతో డీఎఫ్‌వోనే ఇన్‌చార్జీగా వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా బెల్లంపల్లి ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా డీఎఫ్‌వోనే అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఏకంగా డీఎఫ్‌వోకు మూడు డివిజన్‌లకు ఇన్‌చార్జీగా వ్యవహరించడంతో పనిభారం పెరుగుతోంది.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నేడు జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం



మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 30: వ్యక్తి జీవితంలో రక్తం ఆవశ్యకత ఎంతగానో ఉంది. రక్త దానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేయవచ్చు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక చాలా మంది మృత్యువాత పడుతున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో విస్తృతంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. శరీరంలో ఐరన్ నిక్షేపాలను క్లియర్ చేయడంలో సహాయ పడుతుందని, గుండె జబ్బులను సైతం నివారిస్తుందని పేర్కొంటున్నారు.రక్తం ఆవశ్యకతను తెలుసుకోవడానికి యేటా అక్టోబర్ 1న జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ బ్లడ్ టాన్స్‌ఫ్యూజన్ అండ్ ఇమ్యునోహెమటాలజీ ద్వారా 1975 అక్టోబర్ 1న రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించారు.

ప్రాథమిక ఆరోగ్య నిర్ధారణ చేసుకోవాలి

రక్తదానం చేసేటప్పుడు ప్రాథమిక ఆరోగ్య నిర్ధారణ చేసుకోవడం ఎంతో ముఖ్యం. రక్తదానం చేయడం ద్వారా వ్యక్తి భద్రతను నిర్ధారించేందుకు ఉపయోగపడుతుంది. రక్తదానం ద్వారా ఆరోగ్య ఇబ్బందులు తలెత్తినా మనకు తెలిసిపోతుంది. సురక్షితమైన రక్తం ఎంతో ఉపయోగకరం. అనేక సందర్భాల్లో రక్తం అవసరం, ఆవశ్యకత కీలకంగా మారి వ్యక్తి జీవితాన్ని నిలబెడుతుంది. ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి, ఆపరేషన్‌లు చేసే సమయంలో రక్తం అవసరం ఏర్పడుతుంది. ప్రతీ ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానం చేయవచ్చు. సగటు మానవ శరీరంలో నాలుగు నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుంది. తద్వారా ఆరోగ్యకరమైన వ్యక్తికి రక్తదానం చేసేందుకు అవకాశం ఉంటుంది. 18 నుంచి 65 సంవత్సరాల వారు రక్తదానం చేయవచ్చు.

రక్తదానం గొప్ప సేవా కార్యక్రమం

మధుసూదన్‌రెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ప్రతినిధి,



రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణం నిలుస్తుంది. ఇప్పటి వరకు 47 సార్లు రక్తదానం చేశాను. జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి మంచిర్యాలలోని ఆసుపత్రికి వస్తారు. వారికి రక్తం అవసరం ఉంటుంది. సమయానికి రక్తం అందక ఎవరైనా చనిపోతే మనిషిగా మనం ఓడిపోయినట్లుగానే భావించాలి. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా అనేక రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఇందుకు పలు అవార్డులను కూడా అందుకున్నాను.

సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రేషన్ డీలర్లు

నస్పూర్, సెప్టెంబరు 30: సమస్యలను పరిష్కరించాలని రేషన్ డీలర్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందించారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గౌరవ వేతనంతోపాటు క్వింటాలు రూ.300 కమీషన్ చెల్లించాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్‌లో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. ఇన్సూరెన్స్‌తోపాటు హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఒక శాతం తరుగు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బియ్యం బస్తాల హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరించాలన్నారు. సత్యనారాయణరెడ్డి, సుదమల్ల కృష్ణ పాల్గొన్నారు.

డ్రా పద్ధతిన స్టాళ్ల కేటాయింపు



డ్రా తీస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

బెల్లంపల్లి, సెప్టెంబరు 30: కూరగాయల మార్కెట్ సముదాయంలో వ్యాపారులకు డ్రా పద్ధతిన స్టాళ్ల కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్టాళ్లకు లక్కీడ్రా తీశారు. వారు మాట్లాడుతూ 108 స్టాళ్లకుగాను 78 మంది వ్యాపారులు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించారని తెలిపారు. డిపాజిట్ చెల్లించిన వారికి లక్కీడ్రా ద్వారా స్టాళ్ళు కేటాయించామన్నారు. మంగళవారం నుంచి నూతనంగా నిర్మించిన మార్కెట్ భవనంలో కూరగాయలు విక్రయించాలని, ఎవరైనా రోడ్డుకిరువైపులా కూరగాయలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఎంపికైన వారి జాబితాను మార్కెట్ భవన నోటీసు బోర్డు ద్వారా తెలియజేస్తామన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



సీమంతాలు చేస్తున్న ఏసీడీపీవో, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు

జైపూర్, సెప్టెంబరు 30: బాలింతలు, గర్భిణీలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో సత్యనారాయణ సూచించారు. సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసంలో మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ఏసీడీపీవో శ్రావణి గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారంపై వివరిం చారు. అనంతరం సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. హెచ్ఎం ప్రేమల, సూపర్‌వైజర్ కవిత, కార్యదర్శి ఉదయ్, పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: ఊరు శ్రీరాంపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. సూపర్‌వైజర్ చందన, అంగన్‌వాడీ టీచర్ ఎస్. పద్మావతి, క్రిష్ణవేణి, పుష్పలత, దీప, సరస్వతి పాల్గొన్నారు.

పట్టు పురుగుల సాగుతో రైతులకు లాభం

జన్నారం, సెప్టెంబరు 30: రైతులు పట్టు పురుగులు సాగు చేయడం ద్వారా లబ్ధి చేకూరుతుందని, అధిక లాభాలు గడించవచ్చని రాష్ట్ర పట్టు పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ లత, సెంట్రల్ సిల్క్ బోర్డు సీనియర్ సైంటిస్టు వినోద్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పొనకల్ రైతు వేదికలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, జగిత్యాల జిల్లాకు చెందిన రైతులకు పట్టు సాగుపై అవగాహన కల్పించారు. పట్టు సాగు ద్వారా వచ్చే లాభాలు, పంట పండించే విధానం, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, రైతు పెట్టుబడి తదితర అంశాల గురించి వివరించారు. రైతులు 2 ఎకరాల్లో పట్టు సాగు చేయడం ద్వారా రూ. 7.50 లక్షలు ఖర్చు వస్తుందని, ఇందులో ప్రభుత్వం నుంచి రూ. 3.75 లక్షల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎకరం మల్బరీ తోట ద్వారా ఆరుగురు వ్యక్తులకు సంవత్సరం పొడవునా ఉపాధి దొరకుతుందన్నారు. డీఎహెచ్ఎస్‌వో అనిత, సెంట్రల్ స్కిల్ బోర్డ్ టెక్నికల్ ఆఫీసర్ రాఘవేంద్ర, అసిస్టెంట్ సెరీ కల్చర్‌డైరెక్టర్ పార్వతి, సురేందర్ రైతులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని సోమవారం కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ రావుల ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలో తలపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ సాధారణ నిధులు రూ.60.90 లక్షలను అభివృద్ధి పనులకు కేటాయించారు. టెండర్ ప్రకటన బిల్లుల చెల్లింపునకు రూ. 30,114లను కేటాయించగా, 14వ ఎఫ్‌సీ కమీషన్ 2016-17, 2017-18 సంవత్సరానికి మిగులు నిధులు రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేసేందుకు ఆమోదం తెలిపారు. పట్టణంలో పలు కేసుల వాదనల ఫీజుల కోసం రూ.3.65లక్షలను కేటాయించగా, డ్రోన్‌తో సర్వే చేసేందుకు సర్వే ఆఫ్ ఇండియా డీటీసీపీ సహకారంతో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ వైస్‌చైర్మన్ సల్ల మహేష్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ అల్లె మారుతీ ప్రసాద్, ఎంఈ మసూద్‌అలీ, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సంపత్, ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి సానిటరి ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీ సమావేశం చైర్మన్ సుర్మిళ్ళ వేణు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 29 అంశాలపై చర్చించి ఆమోదించింది. వైస్ చైర్‌పర్సన్ గెల్లు రజిత, కమిషనర్ చిట్యాల సతీష్, ఆర్ఓ శ్రీనివాస్, ఏఈ మధు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తాం



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 30: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవో హరికృష్ణతో కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి, మంచిర్యాల, దండేపల్లి, ఆకెనపల్లి, కాసిపేట, తాండూర్, నస్పూర్ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులు అందించారు. అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎంఎల్‌సీ ఎన్నికలకు అర్హత గల వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫారం 18, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఫారం 19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. నవంబరు 6వ తేదీ నమోదుకు ఆఖరి తేదీ అని తెలిపారు. అభ్యంతరాలను పరిష్కరించి డిసెంబరు 30న తుది జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్, తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్

కోటపల్లి, సెప్టెంబరు 30: ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వర్తించాలని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోటపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేశారు. ప్రాణహిత సరిహద్దు గ్రామాలు, కేసుల నమోదు, మావోయిస్టుల ప్రాబల్యం, తదితర అంశాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మావోయిస్టు ప్రాబల్య గ్రామాల్లో తనిఖీలు, నాకా బందీలు, ఏరియా డామినేషన్, కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాలు నిర్వహించాలని, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా దిశ నిర్దేశం చేయాలన్నారు. స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీపీ మొక్క నాటారు. రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 6903 కేసుల పరిష్కారం

మంచిర్యాల అర్బన్: రాజీమార్గమే రాజ మార్గమని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28న నిర్వహించిన లోక్ అదాలత్‌లో కమిషనరేట్ పరిధిలో 6903 కేసులు పరిష్కారమయ్యాయని, 66 సైబర్ కేసుల్లో రూ.17,01,816 నగదును రికవరీ చేశామని పేర్కొన్నారు. రికవరీ చేసిన నగదును బాధితులకు ఇప్పించేందుకు కోర్టు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ అధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు. నిందితులు కక్షిదారులకు సమాచారం అందించి, అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను సీపీ అభినందించారు.

సత్ప్రవర్తనతో ఉంటే కేసులు ఎత్తివేసేలా చూస్తాం


మందమర్రిటౌన్, సెప్టెంబరు 30: రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉంటే కేసులు తొలగించేందుకు కృషి చేస్తామని ఏసీపీ రవికుమార్ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లపై ఎప్పుడు నిఘా ఉంటుందన్నారు. ప్రస్తుతం నేరాలకు దూరంగా కుటుంబాల సంక్షేమం కోసం పాటు పడుతున్న వారిని పోలీసులు పరిశీలిస్తుంటారని తెలిపారు. కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం డబ్బులు, మద్యం ఆశ చూపి నేరాలు చేయడానికి ప్రోత్సహిస్తారని, ప్రలోభాలకు లొంగకుండా గొడవలు, నేరాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సత్ప్రవర్తనతో ఉండే వారికి పోలీసుల సహకారం ఉంటుందని తెలిపారు. సమావేశంలో సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, కాసిపేట, దేవాపూర్,రామకృష్ణపూర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

శాకాహారమే ఆరోగ్యానికి మేలు..

పండ్లు, కూరగాయాల్లో ఎన్నో పోషకాలు...

నేడు ప్రపంచ శాకాహార దినోత్సవం...

నస్పూర్, సెప్టెంబరు 30: మనిషి జీవన శైలిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. బీపీ, షుగర్, అధిక బరువు, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నందున ఆహార అలవాట్లు కూడా మార్చుకోవాల్సి వస్తోంది. ఆకు కూరలు, కూరగాయాలు, తృణదాన్యాలతో పాటు శాకాహారంలో అన్ని రకాల పోషక విలువలు ఉంటాయని, ఆర్యోగానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. శాకాహారం తినేవారిని వీగన్ (శాకాహారి) అంటారు. రోజు శాకాహారులు రెండు వేల క్యాలరీల ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శాకాహారంతో గుండె, లివర్, కిడ్నీ సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచిస్తున్నారు. మాంసాహారంతో ప్రయోజనాలు ఉన్నప్పటికి ఆధికంగా తింటే సమస్యేనని చెబుతున్నారు. అయితే మాంసాహారులతో పోలిస్తే శాకాహారుల జీవిత కాలం ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. శాకాహారంతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. మంగళవారం ప్రపంచ శాకాహార దినోత్సవం సందర్భంగా...



శాకాహారం వైపు మొగ్గు..

శారీరంగా, మానసికంగా పౌష్టికాహార లోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఎదగ డానికి శాఖాహారమే మేలని వైద్యులు చెబుతున్నారు. శాకాహారిగా మారితే ఆరోగ్య, జీవన పరంగా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. జ్ఞాపకశక్తి పెరగడంతోపాటు శరీరం కూడా శక్తివంతంగా తయారవుతోంది. ఆరోగ్య సమస్యల కారణంగా చాలా మంది శాకాహారం వైపు మొగ్గుచూపుతున్నారు. ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు, క్యారెట్, ఉల్లిపాయ, దోసకాయ, ముల్లంగి, పప్పుదాన్యలతో పాటు మొక్కజొన్నలు రాగులు, గోధుమలు సమృద్ధిగా తీసుకోవాలి. రక్తహీనత ఎదుర్కొనడానికి బెల్లం, వేరు శనగ, అటుకులు, బచ్చలి, మెంతి, కరివేపాకు, చిక్కుడు పప్పులు, ఖర్జూరం తినడం శ్రేష్ఠం. పాలు పెరుగు, ఆకు కూరలు, చిక్కుడు, సోయాబీన్, క్యారెట్, కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పప్పులు, వేరుశనగలు, పాల ఉత్పత్తులు వీలైనప్పుడల్లా తింటే మంచిది.

ఐసీటీసీ కేంద్రాన్ని పునఃప్రారంభించాలి

చెన్నూరు, సెప్టెంబరు 30: చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎయిడ్స్ పరీక్ష కేంద్రం (ఐసీటీసీ)ను పునఃప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఐసీటీసీ కేంద్రం లేకపోవడంతో చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన గర్భిణీలు, హెచ్ఐవీ అనుమానిత బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా అధికారులు స్పందించి చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీటీసీ కేంద్రాన్ని పునః ప్రారంభించాలని కోరారు. కౌన్సిలర్లు రేవెల్లి మహేష్,అనిల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, సెప్టెంబరు 30: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ దుర్గం ధన్‌రాజ్ అన్నారు. కొత్త మామిడిపల్లి పంచాయతీ పరిధిలోని కంచరాబాయిలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి 320 మేకలు, 70 పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశు వైద్య సిబ్బంది అంజామ్, తిరుపతి, ఇందిరా ,స్వప్న, సత్తన్న, శ్రీనివాస్, శరీష్, రవి, రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ముందస్తు బతుకమ్మ సంబురాలు



దండేపల్లిలో బతుకమ్మ పేరుస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దండేపల్లి, సెప్టెంబరు 30: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం ముందస్తుగా బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈనెల 2 నుంచి విద్యా సంస్థలకు దసరా సెలవులు ఇవ్వడంతో బాలికలు ఆటాపాటలతో ముందస్తు బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి బతుకమ్మ ఆడి సందడి చేశారు. అనంతరం సమీపంలో కడెం కాలువలో నిమజ్జనం చేశారు.

కోటపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రత్యేకాధికారిణి హరిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటాపాటలు ఆడారు. బతుకమ్మ విశిష్టతపై, పూల పండగ సంప్రదాయంపై ఎస్‌వో, ఉపాధ్యాయులు వివరించారు.



కోటపల్లిలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

తిరుమల లడ్డు కల్తీపై నిరసన



నిరసన చేపడుతున్న విశ్వ హిందూ పరిషత్ నాయకులు

గర్మిళ్ల, సెప్టెంబరు 30: తిరుమల లడ్డు కల్తీపై విశ్వ హిందూ పరిషత్ నాయకులు సోమవారం మంచిర్యాలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజ లింగు, కార్యదర్శి రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌లు మాట్లాడుతూ లడ్డు కల్తీ హిందూ వ్యతిరేక శక్తులు చేసిన కుట్రలో భాగమేనని, ఇందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కారణమని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మున్నారాజా సిసోడియా, మధుసూదన్‌రావు, నటేశ్వర్, రవీందర్, శ్రీనివాస్,బాపన్న, శంకర్, రమేష్, సతీష్, వేణు, అశోక్, రజనీష్, రాజు పాల్గొన్నారు.

తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కన్నెపల్లి, సెప్టెంబరు 30: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వం అందించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు సయింపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కాలం చెల్లిన 2015 నాటి రేషనలైజేషన్ నిబంధనలు అమలు చేయాలని చూస్తుందని, దీన్ని విరమించుకోవాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఆదర్శ పాశాలల టీచర్లకు బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలని, కేజీబీవీ టీచర్లకు, సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీరాములు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.